# కార్పొరేటు దోపిడి దొంగల తరపున మోడీ!

- అటవీ సమరక్షణ నియమాలు 2022 ను ఉపసంహరించుకోవాలి!
- రాష్ట్ర నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, మీడియం బాబురావు
- ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ, రాష్ట్ర సదస్సు
- ప్రభుత్వ తీరుపై ఉద్ఘాటించిన వక్తలు




**శామ్, నవంబర్21(కెరటం ప్రతినిధి)**

కార్పొరేటు దోపిడి దొంగల తరపున మోడీ పని చేస్తున్నారని, అటవీ సమరక్షణ నియమాలు 2022 ను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, మీడియం బాబురావు విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ సోమవారం రోజు, ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు ముక్తి సత్యం, కెచ్చెల రంగారెడ్డి, బానోతు ఉక్లా, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ రాష్ట్ర సదస్సుకు ముఖ్య వక్తలుగా హాజరైన వీరు మాట్లాడుతూ అడవులు అడవి భూములోని విశాల ప్రాంతాలను కార్పొరేట్లకు బౌల జాతి సంస్థలకు దారతత్వం చేయటానికి ఆదివాసీలు ఇతర అటవీ నివాసులను గెంటివేసి నిర్వాసితులు చేయటానికి మరోసారి క్రూరమైన దాడి చేసేందుకు భారత ప్రభుత్వం సన్నతమవుతుందని ఇందు కొరకు అటవీ సమరక్షణ నియమాలు 2022ను పార్లమెంట్లో ప్రవేశపెట్టింది వీటిని 2023 బడ్జెట్ సమావేశంలో ఆపదంచవచ్చు వ్యక్తిగత పోడు భూములకు సామూహిక భూములకు అక్కుపత్రాలు అటవీ హక్కులు అటవీ భూమిలో ప్రాజెక్టులు అనుమతులకు సంబంధించిన విషయాలను అటవీ హక్కుల చట్టం 2006 పిసా చట్టం పనుల 1996 భూ స్వేకరణ పునరావాస నష్టపరిహారం చట్టం 2013ల ద్వారా ఆదివాసీలు ఇతర వారంపర్య అటవీ నివాసులు గ్రామ సభలకు లభించిన చట్టబద్ధ అధికారాలను నూతన అటవీ సామరక్షణ నియమాలు 2022ను నీరుగారిస్తున్నాయి ప్రభుత్వ పథకాలను గాని ప్రైవేటు కంపెనీలకు కానీ అటవీ భూములను మళ్లించుటకు ముందుగా ఆదివాసీలు గ్రామసభల ఆమోదాన్ని ప్రభుత్వం తీసుకోవాలని గతంలో సవరించిన అటవీ సంరక్షణ నియమాలు 2003తో పాటు అటవీ హక్కుల చట్టం 2006 లను ఈ నియమాలను ఉల్లంఘిస్తున్నాయి, ఇప్పుడు,సూత్ర రీత్యా, అనుమతి తుది, అనుమతులను, కేంద్ర ప్రభుత్వం ఇచ్చి,అటవీ భూమికి నికర,ప్రస్తుత ధరను కంపెనీ,చెల్లించిన తర్వాతనే,కేవలం లాంచనంగా,అటవీ హక్కుల పరిశీల పరిశీలించడం జరుగుతుంది, ముఖ్యంగా, దేశంలో ఆదానీ,అంబానీ దోపిడీ దొంగల తరపున మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని కార్పొరేటు పాద సేవకు అంకితమై దేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ నిరంకుశ వైఖరిని ఎండగట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఒకే తాను గుడ్డల్ల వ్యవహరిస్తూ, ఆదివాసీలకు అన్యాయం,చేస్తూ వారి భూముల నుంచి గెంటి వేయడం కోసం, తీవ్రమైన కుట్రాలకు పాల్పడుతున్నారని, తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి విప్లవ వీరులు బిర్సాముండా, కొమరం భీం లాంటి మహావీరులని,కన్నా, దేశం నాడు బ్రిటిష్ వారిని తరిమికొట్టిన విధంగానే,నేడు కూడా అదే స్ఫూర్తితో పాలక ప్రభుత్వాలను తరిమికొట్టాలని, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలనుసరిస్తున్న, దోపిడీ విధానాలని ప్రతిఘటించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గతంలో మోడీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను ఏరకంగా తీసుకువచ్చిందో దేశంలో రైతులు ప్రజలు సంఘటితమై మూడు వ్యవసాయం నల్ల చట్టాలని ఎలా ప్రకటించారు. దేశ ప్రజలకు తెలుసునని, రానున్న కాలంలో మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలకి ప్రజలు ఎలా బుద్ధి చెప్పాలో తెలుసునని ప్రజలు చరిత్ర నిర్మాతలని పాలక ప్రభుత్వం అనుసరిస్తున్న దోపిడీ విధానం మార్చుకోకపోతే ప్రజలు చరిత్ర చెత్తబుట్టలో విసిరివేయటం తథ్యమని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

ఎస్కే.సాబీర్ పాషా, రమణాల లక్ష్మయ్య, కల్లూరు వెంకటేశ్వరరావు, గుమ్మడి నరసయ్య, ఆవునూరి మధు, జడ సత్యనారాయణ, ప్రసాదన్న,మండల వెంకన్న, కొర్షం బీమారావు, దానసరి రామ్మూర్తి, జక్కుల వెంకటయ్య, రాయల చంద్రశేఖర్, వి.కోటేశ్వరరావు, అన్నవరపు సత్యనారాయణ, శిరీష లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ, అన్నవరపు కనకయ్య,గోకిన పల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొని ఈ సభలో మాట్లా డారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరరావు, ఎస్ కే ఉమర్, బండారి ఐలయ్య, డేవిడ్ కుమార్,జి సక్రు, నందగిరి వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్,వై శ్రీనివాస్ రెడ్డి, జమలయ్య, కందగట్ల సురేందర్, నిర్మల, ఆదిలక్ష్మి, గూగుల్ ధర్మ, అమర్లపూడి రాము, మంజుల, రవి, నాగేశ్వరరావు, జాటోత్ కృష్ణ, మాచర్ల సత్యం, బుద్ధ బిక్షం, నాయిని రాజు, కల్పనక్క, వై ప్రకాష్,జానకి, సావిత్రి, రాంబాబు, గడ్డం లాలయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.












# ఘనంగా జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

**శామ్, నవంబర్21(కెరటం ప్రతినిధి)**

జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు స్థానిక ప్రగతి మైదాన్ నందు ఘనంగా జరిగాయి పోటీలను డిఎంహెచ్వో దయానంద స్వామి, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి ప్రారంభించారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో పాటు మంచి ఖ్యాతి లభిస్తుందన్నారు. క్యారం బోర్డ్, చెస్, ట్రై సైకిల్ రేస్, షాట్ పుట్, జావిలింక్ త్రో, రన్నింగ్ రేస్ మొదటి స్థానాలలో నిలిచిన క్రీడాకారుల హెచ్ఎచ్, కేటగిరి నుండి శిరీష, జస్వంత్, పి అదామి, నవీన్, వికాస్, సత్యనారాయణ, రాకేష్, శ్రవణ్, కుమార్ సాయి తేజ విజువల్ కేటగిరి నుండి సందీప్ నరేంద్ర, బాలకృష్ణ, అంకిత ఓహెచ్ కేటగిరి నుండి బి. ఐలయ్య, నరసయ్య, కరుణాకర్, జరుబాబులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడును. ఈ పోటీలలో సుమారు 280 మంది దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్, ఎమ్మార్వో రామకృష్ణ, విద్య కోఆర్డినేటర్ సైదులు, సిడిపిఓ లేనినా, కనకదుర్గ, వ్యాయామ ఉపాధ్యాయులు మంగీలాల్, రాము, సిహెచ్ లక్ష్మణ్, కే సత్తిబాబు, సిద్దయ్య, శ్రీనివాస్ శ్రావణ్ కుమార్, బేబీ, రవికుమార్, స్వచ్ఛంద సంస్థలు బ్రష్, సత్యసాయి, గౌతమి,టివిపిఎస్, అగపే ప్రత్యేక పాఠశాల నిర్వాహకులు టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని, ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్, సత్తిబాబు, రాము సాయి. కళా బాబు, రెడ్డి సాయిబాబా, అల్తాఫ్ ఇతరులు పాల్గొన్నారు.